నవతెలంగాణ

మహబూబ్‌నగర్

ఆదివారం | ఫిబ్రవరి 25, 2024 | www.navatelangana.com

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28 నుంచి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ కోరింది. శనివారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పరీక్షల సెంటర్ల దగ్గర విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తరగతి గదిలో ఫ్యాన్లు, లైట్స్, అదేవిధంగా తాగునీటి సౌకర్యం మరియు మౌళిక వసతులు కల్పించాలని కోరారు.. గ్రామాల నుంచి చాలామంది విద్యార్థులు పరీక్ష వ్రాయడానికి వస్తున్నవారికి 5 నిమిషాలు ఆలస్యమైనా లోపలికి అనుమతించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్, అధ్యక్షుడు భరత్, నాయకులు రాము పాల్గొన్నారు.

వక్స్ బోర్డు చైర్మన్ కు శుభాకాంక్షలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర వక్స్ బోర్డు నూతన చైర్మన్ గా ఎన్నికైన శ్రీ సయ్యద్ అజ్మత్తుల్లా హుస్సేన్ ను శనివారం హైదరాబాద్ లోని హజ్ హౌం లో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒబే దుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, గులాం జహీర్, షా ఫైసల్, మూసా జాఉష్, ఫకృద్దీన్, ఖాధర్,జహీద్,మహ్మద్ అక్బర్ పాల్గొన్నారు.

విద్యనే విద్యార్థి భవిష్యత్తుకు పునాది

- హైకోర్టు న్యాయవ్యాది నోవా బిల్ గేట్స్ రెడ్డి



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రతి విద్యార్థికి పదో తరగతి విద్యనే భవిష్యత్తుకు పునాది లాంటిది అని లక్ష్యాన్ని ఎంచుకొని కష్టంతో అనుకోకుండా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఇష్టపడి చదివితే ప్రతి విద్యార్థి కూడా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హైకోర్టు న్యాయవ్యాది బరిగెల నోవా బిల్గేట్స్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది గుమ్మడి వెళ్లి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థులకు, కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు, సంఘ సువార్త సేవకులు రాజారత్నం పదవ తరగతి పరీక్షలు రాయడానికి పరీక్ష ప్యాడులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, పదవ తరగతిలో పదికి పది మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పై చదువుల కోసం మొదటి బహుమతి పది వేలు, రెండో బహుమతి రూ.5 వేలు, మూడో బహుమతి 3 వేల, నగదు బహుమతిగా అందజేస్తామని హామీ ఇచ్చారు. చదువుకు పేదరికం అడ్డు కాదని క్రమశిక్షణతో పెరిగిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అలాంటి విద్యార్థులకు పై చదువులకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలోని నైపుణ్యతను వెలికితీయడం కోసమే సువార్త సంఘ ఆధ్వర్యంలో బహుమతులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు లక్ష్యం సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని లక్ష్యం సాధించే వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా గమ్యం వైపు సాగాలని విద్యార్థులకు సూచించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యా బలోపే దానికి కృషి చేస్తున్న సువార్త సంఘకర్తలను ఉపాధ్యాయులు అభినందించారు.కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు గౌస్ ,ప్రెస్ క్లబ్ గౌర అధ్యక్షులు బాల్ రెడ్డి, సీనియర్ పత్రిక నాయకులు వెంకటయ్య, సువార్త సంఘకర్త పెద్దలు రుతమ్మ, రాము, కిరణ్, చరణ్, చంద్ర , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన బండ యాదయ్య అనే రైతు యొక్క గడ్డివాము ప్రమాదవశాత్తు కాలిపోయింది. యాదయ్యకు 10 ఆవులుంటాయి. ఇటీవల పశుగ్రాసం కొన్నాడు. అనుకోకుండా ప్రమాదం జరగడంతో ఆ యొక్క రైతుకు 50 వేల రూపాయల నష్టం జరిగిందన్నారు. జరిగిన సంఘటనను కృష్టారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోపాల్ రెడ్డి ఎమ్మెల్యే గారికి చెప్పడంతో విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితిని గురించి ఆరా తీశారు.అనంతరం రైతుకి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే గారి వెంట క్రిష్టారం గోపాల్ రెడ్డి, వెంకటేష్, శివ, గోవర్ధన్, బండ శివ, ఉదండాపూర్ రామాంజనేయులు ఉన్నారు.

చిన్నారెడ్డికి పదవిరావడం హర్షదాయకం

- వనపర్తి అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం అందిస్తాం
- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న డాక్టర్ జి చిన్నారెడ్డికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా పదవి రావడం హర్షదాయకమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన చిన్నారెడ్డికి ఆయన శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లాలో గత ప్రభుత్వంలో అనుమతులు వచ్చి కార్యరూపం దాల్చని పనులను వేగిర పరచాలని ఆయన కోరారు. పార్టీలకు అతీతంగా ఈ ప్రాంతానికి మేలు జరగాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఆ దిశగా బాధ్యత తీసుకుని పనిచేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు. పార్టీలు వేరైనా ఈ ప్రాంతానికి మరింత మేలు జరగాలన్నదే ఆశయమని తెలిపారు. వనపర్తి అభివృద్ధి మరింత ముందుకుసాగాలని ఆకాంక్షించారు. దేశంలోనే కేవలం ఐదేళ్లలో ఏ నియోజకవర్గంలో చేయనంత అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో వనపర్తిని అగ్రభాగానా నిలిపామని, ఈ ఉరవడిని కొనసాగించాలని సూచించారు. ఆయా రంగాల్లో పెండింగులో ఉన్న, మొదలుపెట్టాల్సిన పనుల విషయంలో చొరవ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

పెబ్బేరులో కాంగ్రెస్ సంబరాలు

నవతెలంగాణ- పెబ్బేరు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి చిన్నారెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు పదవి కట్టబెట్టింది. దీంతో ఆ పార్టీ నాయకులు పెబ్బేరు పురపాలక కేంద్రం సుభాష్ చౌరస్తా నందు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మెగా రెడ్డికి టికెట్ రావడం ఆయన గెలవడంతో చిన్నారెడ్డికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పురపాలక పలు గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రైవేట్ కి 'చెత్తసేకరణ'

- రోడ్డున పడిన ఆటో కార్మికులు
- మున్సిపల్ కార్మికులను సైతం గెంటేసే యత్నం
- అలంపూర్‌లో తాగునీటికి ప్రయివేటుకు సైరన్
- ఆందోళనలో కార్మికులు
- ఎజెన్సీలను రద్దుచేసి పాత వారినే విధుల్లోకి తీసుకోవాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి.
- గద్వాలఎజెన్సీలు, ఆటో కార్మికులను పిలిచి మాట్లాడే పనిలో ఉన్నాం. : శంకర్ సింఘ్, మున్సిపల్ కమిషనర్, గద్వాల

ఏండ్ల తరబడి తక్కువ వేతనాలు తీసుకుంటూ... చెత్తసేకరించే ఆటో డ్రైవర్లను తీసేసి ప్రయివేటు ఎజెన్సీలకు ఇచ్చే పనిలో పాలక వర్గాలున్నాయి. ఉన్నఫలంగా ఉద్యోగాల నుండి తొలగిస్తే.. మా కుటుంబాల పోషణ ఎలాగని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో పనిచేసే 17 మంది ఆటో కార్మికులను తొలగించి వీరి స్థానంలో ప్రయివేటు ఎజెన్సీలకు బాధ్యత అప్పగించడంపై కార్మికులు, కార్మిక సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎజెన్సీలకు అప్పగించే నిర్ణయం వెనిక్కి తీసుకోకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మున్సిపాల్టీలో ఆటో వ్యవస్థ వచ్చిన నాలుగేండ్ల నుంచి ఆటో డ్రైవర్లు చెత్తసేకరణలో ఉన్నారు. తక్కువ వేతనం అయినా వీరు శ్రమకోర్చి విధులు నిర్వహించారు.విధుల్లోకి తీసుకున్న సమయంలో ఎటువంటి నిబంధనలు పెట్టకుండా ఇప్పుడు తీసేయడం కార్మికులకు ద్రోహం చేసినట్లువుతోంది.మున్సిపల్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్‌ల నిర్ణయం అప్రస్వామికంగా ఉంది. ఆదాయం తక్కువయ్యి ఖర్చు ఎక్కువ అవుతుందని తీసేస్తున్నారా... లేక మున్సిపల్ కార్మికులు ఏమైనా విధులు నిర్వహించడం లేదా చెప్పి తీసేయాలి. పెరుగతున్న జనాభాకు అనుగుణంగా ఆటోల సంఖ్యను పెంచి డ్రైవర్లకు ఉపాధి కల్పించాల్సింది పోయి ఉన్న డ్రైవర్లను తొలగించడం దారుణమన్నారు. ప్రయివేటుకు అప్పగించడం ద్వారా... ప్రతి ఇంటినుండి చెత్త సేకరణకు కొంత సొమ్మును వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. మున్సిపల్ సిబ్బంది అయితే ఇటువంటి వసూళ్లకు సహకరించరు. అదే ఎజెన్సీలయితే... డబ్బులు వసూలు చేస్తారు.

ఉమ్మడి జిల్లాలో 19 మున్సిపాల్టీలున్నాయి. వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల మున్సిపాల్టీలు గ్రేడ్ -1 మున్సిపాల్టీలుగా ఉన్నాయి. మిగితావి నగర పంచా యతీలను మున్సిపాల్టీలుగా మార్చారు. 2700 మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారు.వీరంతా ఉద్యోగ బద్రత కోసం ఏండ్ల తరబడి ఆందోళనలు చేస్తున్నారు. కనీస వేతనాలు లేకపోయినా.. భవిష్యత్తు లోనైనా పర్మి నెంట్ అవుతుందనే బరోసాతో వీరు విధులు నిర్వహిస్తున్నారు. ఒక వైపు కనీస వేతనాల కోసం ఉద్య మాలు చేస్తుంటే మరోవైపు వీరిని వీదుల్లో పడేలాగా పాలక వర్గాలు వ్యవహరిస్తున్నాయన్నారు. మిషన్‌బగీరథ ద్వారా సరఫరా చేసే తాగునీటి రంగాన్ని సైతం ప్రయివేటుకు ఇచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే అలంపూర్ మున్సిపాల్టీలో తాగునీటిని సరఫరా కోసం వినియోగ దారుల నుంచి డబ్బుల వసూలు చేస్తున్నారు. ఇదే ఆచారం యావత్ జిల్లా అమలు చేసే అవకాశాలున్నాయని వినియోగ దారులు ఆందోళన చెందుతున్నారు.

కార్మికులను తొలగించే ఉద్దేశ్యమేమి లేదు

నేను ఇటీవలనే బాద్యతలను స్వీకరించాను. ఎజెన్సీల విషయం నాకు తెలియదు. కార్మికులకు అన్యాయం జరగకుండా చూస్తాను.ముఖ్యంగా నియామకమైన ఎజెన్సీలను ఆటో కార్మికులను కూర్చోబెట్టి మాట్లాడుతాను. ఎవరికీ అన్యాయం జరగుకుండా చూస్తాను.

డి. శంకర్‌సింఘ్, మున్సిపల్ కమిషనర్ గద్వాల



ఎజెన్సీ వ్యవస్థను రద్దు చేసి పాత ఉద్యోగస్తులను విధుల్లోకి తీసుకోవాలి



గద్వాల మున్సిపల్ పరిధిలో పనిచేసే ఆటో కార్మికులను రోడ్డున పడేశారు. ముఖ్యంగా ఈరంగంలో పనిచేసేందుకు ఎజెన్సీలను నియామకం చేస్తున్నారు. నాలుగేండ్లుగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న కార్మికులను కాదని కొత్తవారిని తీసుకోవడం బావ్యం కాదు.

వెంకటస్వామి,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గద్వాల

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు చేయండి

- కలెక్టర్ జి.రవినాయక్

నవతెలంగాణ - మహబూబ్ నగర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహబూబ్ నగర్ పాలమూరు యూనివర్సిటీ లో ఏర్పాటు చేయనున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అదనపు కలెక్టర్(రెవెన్యూ) మోహన్ రావు సంబంధిత అధికారులతో కలిసి యూనివర్సిటీ లో ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో మహబూబ్ నగర్,జడ్చర్ల,దేవరకద్ర నియోజక వర్గాల కు సంబందించి,యూనివర్సిటీ ఫార్మా సూటికల్ సైన్సెస్ భవనం లో షాద్ నగర్, లైబ్రరీ భవనం లో కొడంగల్,ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్‌లో నారాయణ పేట,మక్తల్ నియోజకవర్గాల కౌంటింగ్ కు సంబంధించి ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.



ఇందులో భాగంగా స్ట్రాంగ్ రూములు,కౌంటింగ్ హాల్ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు చేశారు సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్,డి.ఎస్పీ రమణా రెడ్డి, అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

'కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పాలి'

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భారతీయ జనతా పార్టీ చేపట్టిన విజయ సంకల్పయాత్ర వస్తున్న స్పందన చూసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విహారయాత్ర అనడం సరి కాదని, వెంటనే క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజం కానీ వ్యక్తిగత విమర్శలు ఉండరాదని హితవు పలికారు. ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని వారి అభివృద్ధికి పాటుపడాలని చూసించారు.పద్ధతి మార్చుకోకపోతే రెట్టింపు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి, క్రిస్టియన్ నాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య ,పట్టణ అధ్యక్షుడు నారాయణ యాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా జిల్లెల్ల చిన్నారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా వనపర్తి జిల్లాకు చెందిన మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక పదవి కట్టబెట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాలు శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇకనుంచి ఆయన మంత్రి హోదాలో కొనసాగు తారని ఆమె తెలిపారు. 40 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన చిన్నారెడ్డి రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి క్యాబినెట్ హోదా తో కూడిన సముచిత స్థానాన్ని కల్పించారని నాయకుల ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అరుణమ్మ హోదా తెచ్చి ఓట్లు అడుగు

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్తా
- దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ వివక్ష



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందాలని ఉద్దేశంతో బిజెపి సంకల్ప యాత్ర లో కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తున్న అరుణమ్మ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా తెచ్చి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్త బిజెపి నాయకులను డిమాండ్ చేసింది. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరో అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ తో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో బిజెపి సంకల్ప యాత్ర చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా నాయకులు వ్యవహరించడం సిగ్గుచేటని ఆమె ప్రశ్నించారు.షాద్నగర్ జిల్లా అంటూ మాట్లాడుతున్న అరుణమ్మ ఈ జిల్లాపై నీకు అవగాహన లేదు అని లేదని ఆమె ఎద్దేవా చేశారు. పదేళ్లపాటు దేశంలో అధికారంలో ఉన్న మీ పార్టీ నాయకుల దగ్గర పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా తీసుకువచ్చేందుకు ప్రయత్నించలేదన్నారు. ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టులు ప్రజలకు సాగునీరు త్రాగునీరుకు ఉపయోగపడుతున్న విషయం నీకు తెలియదా అంటూ ఆమె ప్రశ్నించారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నడిగడ్డలు టిఆర్ఎస్ తో కలిసి కాంగ్రెస్ పార్టీని ఓడించ లేదా అంటూ ఆమె వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కనుమరుగై పోతుందని అందుకోసమే బిజెపి బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ ఓడించే కుట్టలు చేస్తున్నారంటూ ఆమె ఆరోపించారు. కాలేశ్వరం ఏటీఎం సెంటర్ పేరుతో కెసిఆర్ దోచుకున్న అవినీతిపై ఎందుకు మీరు మాట్లాడటం లేదన్నారు. పదేళ్లపాటు నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ లాంటి 70 శాతం పెంచి ప్రజలను మోసం చేసినందుకు మీకు ప్రజలు ఓట్లు వేయాల అని ఆమె ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో ముగిసే వరకు ప్రతిరోజు నీ తప్పులను ఎత్తిచూపుతో ఇక్కడనే ఉంటానని ఆమె డీకే అరుణకు సవాల్ విసిరారు. మరో అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి విద్యార్థి దశ నుంచి ఒకే పార్టీలో, ఒకే లక్ష్యం, ఒకే సిద్ధాంతం కోసం పనిచేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. బిజెపి పార్టీలో సీట్లు అడుగుతున్న వ్యక్తులు డీకే అరుణమ్మ ఏపీ జితేందర్ రెడ్డి ఇప్పటివరకు ఎన్ని పార్టీల జెండాలు మార్చిన విషయం ప్రజలకు తెలుసు అని వారు అన్నారు. అరుణమ్మ గెలుస్తామని అంటే ఎంఐఎం కూడా పోటీ చేసే అవకాశం ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ కు కేటాయించిన బడ్జెట్ ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కేటాయించిన దానికన్నా ఎన్నో రేట్లు ఎక్కువగా ఉందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక సీట్లు కాంగ్రెస్ చేసి దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్టీ సెల్ కన్వీనర్ లింగం నాయక్, ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిబాబా, మాజీ కౌన్సిలర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE AT: KALWAKURTHY
O.S. No. 78 OF 2022

Between: -
State Bank of India, Kalwakurthy Branch Reptd. by its Branch Manager ......Plaintiff

AND

Chintha Anjaneyulu ...Defendant

To,
Chintha Anjaneyulu S/o Chintha Chinnaih, Age:56 years, Occ: Cook R/o H.No.2-77, Indiranagar, Kalwakurthy Town and Mandal, Nagarkurnool district

WHEREAS, the above named plaintiff has filed the above suit against you for recover of amount of Rs.1,21,518/-. The said suit stands posted to 29-02-2024 for your appearance and your are hereby directed to appear before the above court by 10-30 A.M. on the said date in person or through advocate, otherwise the matter will be decided ex-parte on the material available on records.

"BY ORDER OF THE COURT"
Counsel for Plaintiff
A. Venkateshwar Rao
B.Sc., B.L.
1-71/A, Near S.B.I, Kalwakurthy-509324, Cell 9440867579

IN THE COURT OF THE HON'BLE II ADDILITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 221 OF 2022

BETWEEN
Avula Hanumanthu & 2 others ...PLAINTIFFS

AND

Tahsildar, Khairtabad mandal and others ...DEFENDANTS

To
R-3.
Smt. T. Amulya W/o. T. Mahender, and D/o. Avula Krishna, aged about 45 Years, Occ: Housewife, R/o. 13-6-439/3, Satyanarana Nagar Colony, Gudimalkapur, Mehdipatnam, Hyderabad:28
R-4
Smt. K. Durga Bhavani W/o K. Tirupathaiah and D/o A Krishna, aged about 38 years, Occ. Housewife, R/o H.No.5-53, Tukkaguda, Mahenswaram Mandal, Thukkuguda, Ranga Reddy District, TS 501 359
R-5
Smt. V. Bhanu Priya w/o V. Madhu, and D/o Avula Krishna, aged about 34 years, Occ. Housewife, R/o H. No.3-48,Baolanagar,Kalavakurthy Mandal, Kalwakurthy, Mahaboob nagar District.

Whereas the above named Plaintiffs filed the above suit for declaration to declare the Plaintiffs are the legal heirs of Smt. Avula Lakshmi. The said suit is posted for your appearance on 5/3/2024 at 10:30 Hrs in the above court. You are hereby ordered to appear in the said court in Person or duly appointed by advocate on the date and time stated above. If you failed to appear on the said date and time, the Hon'ble Court will hear the matter and decide the matter in your absence.

// BY ORDER OF THE COURT //
R. A. ACHUTHANAND
B.com(Hons) M.B.A..LL.B.
ADVOCATE
1-1-651/7/1, Gandhi Nagar, Hyderabad-500080, Tel: 27613027,

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | ఫిబ్రవరి 25, 2024 | www.navatelangana.com

రోడ్డు విస్తరణకు సహకరించని వారికి కాంగ్రెస్ మద్దతు

నవతెలంగాణ వనపర్తి రూరల్

అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డు విస్తరణకు ఒకే ఒక ఇంటి యజమాని అడ్డుపడి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుంటే స్థానిక ప్రజాప్రతినిధి అడ్డుపడి మున్సిపల్ సిబ్బందిని అడ్డుకోవడం ప్రజలు గమనిస్తున్నారని రోడ్డు విస్తరణకు సహకరించని వారికి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ప్రశ్నించారు. దశాబ్దాల కల అయినటువంటి రోడ్డు విస్తరణ ఎన్నో వ్యాయా ప్రయాసలకు ఓర్చి మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి సహకారంతో 90 శాతం పూర్తి చేశారని 10 శాతం పనులు మిగిలిపోయాయని మిగిలిన పనులు పూర్తిచేసి పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు విస్తరణకు అడ్డుపడిన వారికి మద్దతు ఇవ్వడం శోచనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు విస్తరణ పూర్తి చేస్తాము అన్న మాటకు కట్టుబడి ఉన్నారా లేదంటే ఓట్ల కోసం ఇచ్చినటువంటి హామీలకు లొంగి రోడ్డు విస్తరణకు అడ్డుపడతారా అని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా మిగిలిన రోడ్డు విస్తరణకు సహకరించి అభివృద్ధిని కొనసాగించాలని ఆయన కోరారు

వనపర్తి టౌన్ 2 ఎస్సైగా రామరాజు నియామకం

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి టౌన్ 2 ఎస్సైగా రామరాజు నియామకం అయ్యారు రాష్ట్రంలో సాధారణ భాగంగా ఈయన వనపర్తి జిల్లా ఎలక్షన్ సెల్ ఇంచార్జ్ ఎస్ఐ నుండి వనపర్తి టౌన్ టు ఎస్సైగా వచ్చారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి కలిసి ఆమెకు పుష్పగుచ్చం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ఇన్చార్జి ఎస్ఐగా సమర్ధ వంతంగా విధులు నిర్వర్తించారని, టౌన్ టు ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ విధుల పట్ల గౌర వంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కరించే దిశగా హామీ ఇస్తూ బాధితులకు ధైర్యాన్ని కల్పిస్తూ విధులు నిర్వర్తించాలని ఆమె అన్నారు ఎటువంటి పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని ఆమె సూచించారు.

విద్యార్థులకు పుస్తకాలందజేత

నవతెలంగాణ- ఆత్మకూర్

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వివిధ గ్రూపుల్లో అత్యుత్తమ పనితీరు కోసం కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు ఏ కురుమూర్తి తన సొంత నిధులతో విద్యార్థుల ప్రోత్సహం కోసం ఉచితంగా ఎంసెట్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను అందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డిఎస్ రాజేశ్వరరావు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారెడ్డికి ఎమ్మెల్యే అభినందనలు

నవతెలంగాణ వనపర్తి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం హర్షనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రత్యేక అభినందనలు తెలిపారు. 40 యేళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితం లో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన డా. జీ. చిన్నారెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ హెూదాతో కూడిన సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పాటునిస్తుందని ఆయన ఆశ భావం చేశారు. రాజకీయంగా ఎంతో అనుభవం కలిగిన చిన్నారెడ్డికి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం దక్కడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

ఓటుహక్కుపై అవగాహన



నవ తెలంగాణ- వనపర్తి

ప్రతి ఒక్క విద్యార్థి ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకుని, ఎన్నికల్లో దాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్వీప్ నోడల్ అధికారి రామమహేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలతో విద్యార్థుల్లో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు స్వీప్ క్యాంపస్ అంబాసిడర్స్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటర్, డిగ్రీ కాలేజీ నుంచి ఇద్దరు విద్యార్థులను క్యాంపస్ అంబాసిడర్లుగా ఎంపిక చేసి వారికి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఇక్కడ అవగాహన పొందిన క్యాంపస్ అంబాసిడర్లు తిరిగి వారి కళాశాలల్లోని విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేస్తారని రామ మహేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, డీసీపీవో రాంబాబు, డీహెచ్ఈడబ్ల్యూవో భాస్కర్, తహసీల్దార్ యాదగిరి, ఈడీఎం పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాళ్ల, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, తుంకుంట జడ్పీహెచ్.ఎస్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. కల్వరాలలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గా తహి మిన్, డీఈవోగా హరిణి దర్గా గిరిజ వ్యవహరించారు 25 మంది విద్యార్థులు తోటి విద్యార్థులకు విద్యను బోధించారు ఫస్ట్ సంతోష్ సెకండ్ గీత థర్డ్ వినోద్ కుమార్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు అందజేశారు. తుంకుంట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా ప్రమీల విద్యాశాఖ మంత్రిగా చంద్రకళ కలెక్టర్గా శైలజ జాయింట్ కలెక్టర్ గా సాయికుమార్ డిఈఓ గా భవాని డిప్యూటీ డీఈవోగా పావని ఎంఈఓ గా శృతి పిఈటిగా ఆంజనేయులు, వినోద్, ప్రశాంత్ వ్యవహరించారు.అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానం చేశారు.కార్యక్రమంలో కల్వరాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, రాజు ,కృష్ణవేణి, చంద్రకళ, శివుడు, పిలేందర్ ,షబ్బీర్, అహ్మద్, తూముకుంట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తిరుమలేష్, కేశవులు, రాజు గౌడ్, పరుశరాముడు, హుస్సేన్ జి, రమేష్ , వెంకటేశ్వర్లు, కృష్ణమ్మ, ఆద్య ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ రాజు, ఎం క్రాంతి కుమార్, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

మదనాపురం : పల్స్ పోలియోను విజయవంతం చేయాలని డాక్టర్ భవాని రెడ్డి తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఆయా గ్రామాల అంగన్వాడి,ఆశా కార్యకర్తలకు పలు అంశాలపై అవగాహన కల్పించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెల 3,4,5తేదీలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పంపిణి చేసేందుకు రూపకల్పన చేసిందన్నారు.0నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలను వేసి జయప్రదం చేయాలని సూచించారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,డిఈఓ విజయ్, అంగన్వాడి,ఆశా పాల్గొన్నారు.

నిందితుడి రిమాండ్

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఒక మైనర్ యువతిని అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి అపహరించగ ఇట్టి విషయంపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఈనెల తేదీ 22 నా మైనర్ యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు అవ్వడం జరిగింది. ఇటి కేసులో మైనర్ యువతి నిన్న అమ్మాయి వాళ్ళ తల్లిదండ్రుల వద్దకు తిరిగి చేరుకోని తనని ప్రేమ పేరుతో నమ్మించి తీసుకెళ్లిన వ్యక్తి గురించి తెలుపారు. ఈరోజు అతన్ని తన గ్రామంలోని అతని ఇంటి దగ్గర పట్టుకొని అరెస్టు చేసి మొదటి తరగతి న్యాయమూర్తి గారి ముందు హాజరు పరచారు. న్యాయమూర్తి నిందితునికి 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించడం జరిగిందని ఎస్సై నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జీపీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి : ఐఎఫ్టియు

నవతెలంగాణ- ఆత్మకూరు

గ్రామ పంచాయతీ వర్కర్స్ పెండింగ్ జీతాలు చెల్లించాలని ఐఎఫ్టియు నాయకులు అన్నారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ మండలాల నాయకులతో కలిసి వనపర్తి జిల్లా లో ఉన్న 14 మండలలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ మలిటీపర్పస్ వర్కర్స్ కొన్ని మండలలో 3నెలలుగా జీతాల రాక వర్కర్స్ తీవ్ర ఇబ్బందులకుగురి అవుతున్నారు. అనంతరం వనపర్తి కార్యాలయ అధికారికి వినతిపత్రం ఇచ్చారు.

అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి

• జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ - వనపర్తి

రానున్న పార్లమెంటు ఎన్నికలకు నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను నిబద్ధతతో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంటు ఎన్నికల సంసిద్ధతపై అదనపు కలెక్టర్ యం. నగేశ్ తో కలిసి నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారు లందరూ వారికి కేటాయించిన విధులను, బాధ్యతలను ఎన్నికల నిబంధనల ప్రకారం బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి ఒక్క అధికారి ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి పేజిని తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఎన్నికల విధులు సక్రమంగా పూర్తి చేసేందుకు నోడల్ అధికారులు అవసరమైన సిబ్బందిని ముందుగానే ఎంపిక చేసుకొని వారికి సరైన శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. ఎన్నికల విధుల్లో అధికారులు ఎలాంటి పక్షపాతం, నిర్లక్షం లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు. వచ్చే వారం రోజుల్లో సెక్టర్ అధికారులకు శిక్షణ



ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలట్ కు సంబంధించి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా సమన్వయం చేసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని, అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చని చెప్పారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కుపై కళాశాలల్లో స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సీ విజిల్, ఫిర్యాదుల స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నియమింపబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈవీఎంల తరలింపు, అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని, ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసు కోవాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందన్నారు.అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, అందరు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి

• వసతి గృహ స్పెషల్ ఆఫీసర్ (ఆడిట్ ఆఫీసర్) శ్రీనివాస్

నవ తెలంగాణ - వనపర్తి రూరల్

ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతి గృహ స్పెషల్ ఆఫీసర్ (ఆడిట్ ఆఫీసర్) శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రత్యేక తరగతులకు గైరాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతం తగ్గకుండా చూడాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు విద్యార్థులు ఏ ఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చని అన్నారు సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు అంతకుముందు వసతి గృహ పరిసర ప్రాంతాలు వంటగది రికార్డులను పరిశీలించారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని



విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి రుచి చూశా విద్యార్థులు భోజనానికి ముందు తర్వాత చేతులు సబ్బుతో కడుకోవాలని అన్నారు మెనూపకారంగా నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ఆంజనేయులు వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో మరో రెండు పథకాలకు శ్రీకారం

నవతెలంగాణ-వనపర్తి

ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు పథకాలకు శ్రీకారం చుట్టనుండడంతో సీఎం రేవంత్ రెడ్డికి మలిదశ ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు మండల దేవన్న నాయుడు శనివారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చెప్పిన మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కానీ గతంలో ఇందుకు విరుద్ధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల గారడితో కాలయాపన చేసిందని ఎద్దేవా చేశారు. మరో వారం రోజుల్లో 500 రూపాయలకు గ్యాస్ పంపిణీ, గృహ జ్యోతి ఉచిత కరెంటు బిల్లు ఈ పథకానికి నగదు బదిలీ విధానం అమలు చేయాలని ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని తెలిపారు. సిలిండర్ తీసుకున్నప్పుడు మొత్తం ధర చెల్లించాల్సి ఉంటుందని, ఆ తర్వాత 500 ఫోనూ మిగతా మొత్తాన్ని సబ్సిడీ రూపంలో లబ్దిదారులకు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి ఈ స్కీమ్ వర్తిస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి ఆన్లైన్ పరీక్షలో విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ- వనపర్తి రూరల్



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి ఆన్లైన్ పరీక్షలు వనపర్తి జిల్లాకు చెందిన కె జానకి రామ్ 9వ తరగతి తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేరు 50 మార్కులకు గాను 47 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు ఈ యొక్క పరీక్షలు భౌతిక శాస్త్ర ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పరీక్షలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించారని 55 మంది పరీక్షలు రాశారని తెలిపారు. ఈ పరీక్షలకు గైడ్ టీచరుగా గురు రాజ్ వ్యవహరించారని వారు ఒక ప్రకటనలో తెలిపారు ఈ పరీక్షలు రెండవ స్థానంలో జగిత్యాలకు చెందిన విద్యార్థిని వైష్ణవి 45 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు ఈ పరీక్షలు నిర్వహించడంలో వనపర్తి జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు బాణం విష్ణు మధుసూదన్ రావు బయోసైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జునుడు మల్లేష్ ఉపాధ్యాయ బృందం గైడ్ టీచర్లు ఈ పరీక్ష విధానాల్లో పాలుపంచుకున్నారని రాష్ట్రస్థాయిలో సైన్స్ టాలెంట్ టెస్టులో వనపర్తి జిల్లా నుంచి మొదటి బహుమతి పొందిన జానకిరామును వీరంతా అభినందించారు.

కేంద్ర ధమనకాండను వ్యతిరేకించండి





నవతెలంగాణ -ఆత్మకూరు

నరేంద్ర మోడీ ధమన కాండను వ్యతిరేకించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు పేర్కొన్నారు.ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గుంటిపల్లి గ్రామాలలో శనివారం ఢిల్లీ రైతులకు సంఘీభావంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్ రాజు మాట్లాడుతూ...ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో రైతులు పెద్ద ఎత్తున నిరసనలు చేస్తుంటే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రైతుల నిరసనలను అనగ తొక్కేటందుకు ప్రయత్నం చేస్తుందని రైతులు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తుంటే వారిని ఢిల్లీ సరిహద్దుల్లోకి రాకుండా ఇనప మేకులు రోడ్లపై అమర్చారని కంచెలు వేసి రైతులను రాకుండా చూస్తుందని 2022లో ఢిల్లీ సరిహద్దుల్లో ఒక్క సంవత్సరం పాటు రైతులు పోరాటం చేస్తే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చి ఆ హామీని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఇప్పటికైనా ఢిల్లీ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని రైతుల పైన దాడులు ఆపాలన్నారు. లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మూలమల్ల గుంటిపల్లి వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

వనపర్తి : బీజేపీ కేంద్ర, హర్యానా ప్రభుత్వాలు యువరైతు శుభకరన్ సింగ్ ను పంజాబ్ బార్డర్లో క్రూరంగా హత్య చేశాయని, దీనికి నిరసనగ వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం బ్లాక్ డే నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి రాజీవ్ చౌక్ వరకుకొవ్వొత్తుల ర్యాలీ రాజీవ్ చౌక్ లో నిరసన తెలిపి ప్రజల ప్రజా సంఘాల నాయకులు సీపీఐ(ఎం) పార్టీ టౌన్ కార్యదర్శి డి. కురుమయ్య. సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్లరాజు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి, ఐద్వా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల మాట్లాడారు.. అమరవీరుడు యువరైతు శుభకరన్ సింగ్ కు జోహార్లు తెలిపారు ఆయన స్ఫూర్తితో రైతు పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు రైతుల పోరాటాన్ని అణచివేసేందుకు వ్యతిరేకంగా దేశం అంతట రైతులు చైతన్యవంతం చేయాలని కోరారు రైతుల నిరసన స్థలంలో రైతుల ట్రాక్టర్లు పోలీసుల ధ్వంసం చేశారన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హర్యానా ముఖ్యమంత్రి రాష్ట్ర హెూంమంత్రి మనోహర్లాల్ కట్టర్ అనిల్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రైతులను చంపి గాయపరచినందుకు నిరసన స్థలంలో అనేక ట్రాక్టర్లను ధ్వంసం చేసినందుకు పంజా ప్రభుత్వానికి హర్యానా పోలీసులకు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు కాల్పులు ట్రాక్టర్లకు జరిగిన నష్టం పై సుప్రీంకోర్టు న్యాయమూర్తి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు అలాగే మృత కుటుంబాలకు కోటి రూపా యల నష్టపరిహారం ఇవ్వాలని పాడైన 100 ట్రాక్టర్లు మరమ్మతులు ఖర్చు లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మదన్, గుజ్జల బాలస్వామి, సీపీఐ(ఎం) పార్టీ టౌన్ కమిటీ సభ్యులు రమేసు.రైతు సంఘం నాయకులు గంధం గట్టన్నా. ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, రాబర్ట్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎస్.రమేష్. నారాయణ, మన్యం, రత్నయ్య మద్దిలేటి, భాస్కర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో 9139 సిలిండర్ సబ్సిడీ దారులు

నవ తెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు మండల కేంద్రంలో గల వివిధ గ్యాస్ ఏజెన్సీల ద్వారా దాదాపు 9139 సిలిండర్ గ్యాస్ సబ్సిడ దారులు ఉన్నట్లు ఏజెన్సీలు తెలిపాయి. హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ద్వారా 7100 అదేవిధంగా ఇండియన్ గ్యాస్ ద్వారా 2028 సిలిండర్ దారులు ఉన్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. ఇవే కాకుండా ఉజ్వల సిలిండర్ గ్యాస్ కోసం స్థానికంగా లభించకపోవడంతో కొన్ని గ్రామాల ప్రజలు పెబ్బేరు మండలంలో కూడా తీసుకున్నట్టు సమాచారం. మొత్తంగా మండలంలో పదివేల సిలిండర్ సబ్సిడీదారులు ఉన్నట్టు అంచనా. మరికొంతమందికి రేషన్ కార్డు లేకపోవడంతో సిలిండర్ సబ్సిడీ పొందలేకపోతున్నారు.. వివరాలను ప్రభుత్వానికి తెలియజేసినట్లు సిలిండర్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు..

లక్ష్మి కి ఘన నివాళులు

నవతెలంగాణ- ఆత్మకూరు



అమరచింత మండల కేంద్రం లో శనివారంలక్ష్మి మూడో వర్ధంతి సందర్భంగాఐద్వా అధ్వ ర్యంలో అమరచింత మండల కేంద్రంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఐద్వా వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల మాట్లాడుతూ లక్ష్మి వీపనగండ్ల మండలంలోని బొల్లారం గ్రామంలో వివాహం చేసుకొని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో వంటశాలలో ఉండి అక్కడ జరిగే ప్రజాతంత్ర ఉద్యమ ంలో కీలకంగా ఉద్యమాలను చేసిందన్నారు. ఉండి అక్కడ జరిగేటటువంటి సభలు సమావేశాలకు హాజరయ్యే ప్రతినిధులకు రుచికరమైన వంటలు చేస్తూ ప్రజా ఉద్యమాలలో పాల్గొనేటటువంటి నాయకుల పిల్లలను ఆడిపి ంచుకుంటూ భోజనం పెడుతూ పిల్లలను పెంచి పోషిస్తున్నటువంటి లక్ష్మి అనారోగ్యంతో చనిపోయారని తెలిపారు.

జీపీ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ

నవతెలంగాణ వనపర్తి



తెలంగాణ జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూని యన్ సీఐటీయూ అను బంధం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మి కులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజ నేయులు శని వారం ఒక ప్రక టనలో పేర్కొన్నారు. ఖిల్లా ఘనపూర్ గ్రామ పంచా యతీ మీటింగ్ హాల్లో తెలం గాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి సమావేశం పి. శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసం గించారు. పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ కిల్ల ఘనపూర్ మండలంలో గతంలో ఐఎఫ్టియు అనుబంధ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఉండేది దాన్ని వీడి సీఐటీయూ అనుబంధ సంఘంలో వంద మంది చేరారు.నూతన మండల కమిటీ అధ్యక్షులుగా ఎం. దాసు, మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా పిశ్రీనివాసులు కోశాధికారిగా, పర్వతాపూర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా బి .లక్ష్మీనారాయణ, ఏ. వెంకటేశు, సహకార దర్శిగా పుష్ప, ఉపాధ్యక్షులుగా బద్రు, శేఖరు, విజయలక్ష్మి సహాయ కార్యద ర్శులుగా కొండ బాలయ్య వెంకటేశు, నాగేషు, కమిటీ సభ్యులుగా శ్రీనివాసులు, మహేష్, కృష్ణయ్య, భాను, 18 మందితో నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.

29న పీఎం విశ్వకర్మ యోజన పై అవగాహన

వనపర్తి : సంప్రదాయ చేతి వృత్తుల వారిని, హస్తకళాకారులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తూ, వారి నైపుణ్యాలను పెంపొందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన(పథకం) పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఈనెల 29న స్థానిక రాజీవ్ చౌక్ లోని తరుణి ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు హైదరాబాదులోని ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్) అభివృద్ధి కార్యాలయ సహాయ సంచాలకులు బి శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందేలా చొరవ చూపాలని కోరారు.

మాంటిస్సోరి విద్యార్థినీలకు సన్మానం

నవ తెలంగాణ పెబ్బేరు



విద్యార్థినీ,విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్ర మాలు, ఆటలు ఉండటం వల్ల విద్యా ర్థులు మానసికంగా దృఢంగా తయా రవుతారని గ్రహించి ఆటలలో ప్రోత్స హించారు. ఆ కృషి ఫలి తంగానే మా పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యా రని పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ గౌడ్ తెలిపారు. సూర్యాపేట జిల్లా మల్లారెడ్డి గూడెం మండలం చింతల పాలెం గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో విద్యార్థినీలు రిషిత 8వ, తరగతి,అశ్విని 9వ తరగతి మంచి ప్రతిభ కనబరిచినందుకు వారిని గుర్తించి అభినందిస్తూ ప్రశంసా పత్రాలు ఇచ్చారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరి ప్రసాద్ రెడ్డి విద్యార్థినీలను సన్మానించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లత ఉన్ని కృష్ణన్,పాఠశాల పిఈటి మహేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చి 9న నేషనల్ లోక్ అదాలత్

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూర్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, మార్చ్ 09 వ తారీఖున కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉంటుంది. కాబట్టి మీ, మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్) రాజీ చేసుకునేందుకు అవకాశం వచ్చినదనీ ఎస్సై నరేం దర్ తెలిపారు. రాజీ చేసుకునే ఇరు వర్గాలు మార్చ్ 09న సంబంధిత ఆత్మకూర్ కోర్టు కి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడుననీ అన్నారు.



డీఎస్సీ విడుదల చేయాలి : బీఎంపీ

నవతెలంగాణ-తాడూర్

టెట్‌తో కూడిన మెగా డీఎస్సీ వెంటనే విడుదల చేయాలని బీఎంపీ పార్ల మెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ అన్నారు. తాడూరు మండల కేంద్రంలో బహుజన్ ముక్తి పార్టీ అంబేద్కర్ సంఘం శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంటనే టెట్‌తో కూడిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు వయోపరిమితి రెండు సంవత్సరాలు పెంచడంతో సీనియర్ నిరుద్యోగులకు అవకాశం ఉండటం వలన, టెట్ క్వాలిఫైడ్ కానీ నిరుద్యోగులకు మరో సారి అవకాశం కల్పించి టెట్‌తో మెగా డీఎస్సీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల నాయకులు జెట్టి చంద్రయ్య, శివాజీ సంఘం నాయకులు కోళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

బిజినేపల్లి : మండలంలోని పర్యటనలో భాగంగా వెలుగొండలో ఉపాధి హామీ పథకం కింద ఫీడర్ ఛానల్ పూడికతీత పనులను పరిశీ లించారు. కూలీలు నిబంధనలుగా ప్రకారం 8గంటలు పని చేసినచో రూ.272 పొందొచ్చని కూలీలకు సూచించారు. అదేవిధంగ మంగనూ రులో మోరి కాలువల శుభ్రత, వాటర్ లీకేజీ పనుల గురించి పరిశీలించి మోరీల శుభ్రతను ఉంచుకోవాలని సూచించారు. వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీదేవి పాల్గొన్నారు. అనంతరం గ్రామ నర్సరీని సందర్శించి ఎండలు ఎక్కువగా ఉన్నందున సేడ్ నెట్ ఏర్పాటు చేయాలని సూచించారు.

లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలి : ఎంపీపీ



తెలకపల్లి : విద్యార్థులు ఇష్టంతో చదివి అనుకున్న లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్‌లో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉత్తమంగా బోధించిన విద్యార్థి అధికారులకు, ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులుగా అనూష్నవి, కరస్పాండెంట్ రిషిక, వైస్ ప్రిన్సిపల్‌గా సోనీ, మీనాక్షి కలెక్టర్‌గా రచనారెడ్డి, ఆర్‌జేడీగా విష్ణు, డీఈవోగా అనిల్, విద్యాశాఖ మంత్రిగా ఉదయ్, డిప్యూటీ డీఈఓగా అఖిలేష్ యాదవ్‌తో పాటు, 64మంది విద్యార్థి ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆర్.రమేష్. పాఠశాల ప్రిన్సిపల్, ఎం.శ్రీనివాస్ గౌడ్, ఎం.శివప్రసాద్, రమేష్ గౌడ్, రామస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మల్లురవిని ప్రకటించాలి'

కందనూలు : ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ కోసం నమ్మకంగా పనిచేస్తూ, గత ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటు కోసం నిస్వార్థంగా పని చేసి, సీనియర్ నాయకులుగా రాష్ట్ర ముఖ్యమంతిగా ఉన్నా రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ, పార్టీలో సమస్య ఉన్నా ప్రతి చోట పెద్దన్న పాత్ర పోషిస్తూ సమన్వయ పరుస్తూ పార్టీ ముందుకు నడుపుతూ, సామాన్య ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే డా.మల్లురవిని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని జిల్లా ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ.హబీబ్ రెహ్మాన్ అన్నారు. డా.మల్లురవిని ఎంపీగా గెలిపించికొని వారు పార్టీ కోసం పనిచేసిన కష్టానికి బదులుగా తగిన గౌరవాన్ని ఇచ్చే బాధ్యత కాంగ్రెస్‌పైన ఉందన్నారు.

కేటీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలన

కందనూలు : జిల్లా కేంద్రంలో కొల్లాపూర్ చౌరస్తా దగ్గర బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగే నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం

తిమ్మాజిపేట : జిల్లా కేంద్రంలో ఆదివారం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ శనివారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

పబ్లిక్ స్కూల్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కందనూలు : హైదరాబాద్, బేగంపేట్ పబ్లిక్ స్కూల్లో ఒకటవ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు రామంతపూర్, బేగంపేట్ పాఠశాలల నుండి ఒక్కొక్క సీటు కేటాయించామన్నారు. గ్రామీణ షెడ్యూల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం ఒక లక్ష యాభై వేలకు మించకుండా ఉండాలని, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రెండు లక్షలకు మించకుండా ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం విద్యార్థి పేరు మీదనే ఉండాలని విద్యార్థిని, విద్యార్థులు జూన్ 1, 2017 నుంచి మే 31, 2018 మధ్య జన్మించిన వారే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మీసేవ కేంద్రాల్లో ఎస్సీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ మార్చి 12 సాయంత్రం 5గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో మార్చి 15న ఉదయం 11గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఇసుక ఫిల్టర్ ధ్వంసం

బిజినేపల్లి : మండలంలోని లట్టుపల్లి, నక్కల చెరువుతాండ, మీటియా తండాలలో శనివారం పోలీస్, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఇసుక ఫిల్టర్లను ధ్వంసం చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఫిల్టర్ ద్వారా ఇసుక తయారు చేస్తున్న కేంద్రాలకు వెళ్లి తనిఖీలు నిర్వహించారు. మొత్తం 13 కేంద్రాల వద్ద తనిఖీలు చేసి ఇసుక ఫిల్టర్ సామాగ్రిని ధ్వంసం చేశారు. విచారణ నిర్వహించి సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇసుక ఫిల్టర్ల దాడుల్లో తహసీల్దార్ శ్రీరాములు, ఎస్సై నాగశేఖర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ -వంగూరు



మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలోనే శ్రీకారం చుడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో సీనియర్ నాయకులు జానకి రామారావు శుభకా ర్యానికి ముఖ్యఅతిథిగా వచ్చి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కల్యాణ లక్ష్మి పథకం ఉండదని హేళన చేసిన వారికి బుద్ధి చెప్పండన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా వారం రోజుల్లో రెండు గ్యారెంటీలు కూడా ప్రవేశపెడతామని ఆయన తెలిపారు. ఉచిత కరెంటు, రూ.500కి సిలిండర్‌కు శ్రీకారం చుడతామన్నారు. కష్టపడిన కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులకు నేనున్నానని ఆయన భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు కష్టపడి ఎంపీ సీట్లు కానీ, లోకల్ ఎలక్షన్లలో కానీ మనమే ముందుండి గెలుపొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పండిత్ రావు, ఎంపీటీసీ రమేష్ గౌడ్, అల్వాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పాండురంగారెడ్డి, శంకర్ యాదవ్, జనార్ధన్, యాదగిరిరావు, ముత్యాలరెడ్డి, హరీష్ రెడ్డి, సతీష్ రెడ్డి, నారాయణ రెడ్డి, రఫీ, రమేష్, సత్యం, గఫూర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

నవ తెలంగాణ-కందనూలు

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఎంఆర్పీ రేటు చెల్లించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని, రైతు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఢిల్లీ నగర సరిహద్దుల్లో రైతులు చేస్తున్న వీరోచిత పోరాట స్ఫూర్తికి మద్దతుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బ్లాక్ డేలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ పంటలకు కనీసం మద్దతు ధర ఎంఆర్పీ రేటు చెల్లించాలన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, కేరళ, యూపీ, ఎంపీ తదితర రాష్ట్రాలు రైతులు గత వారం రోజుల నుంచి ఢిల్లీ శంభు సరిహద్దుల్లో వీరోచితమైన పోరాట నిర్వహిస్తుంటే కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా రైతుల ఉద్యమాన్ని అణచడానికి పారామిల్టరీ దళాలు సైన్యాన్ని మొహరించి రోడ్లపై మేకులు బిగించి, భారీ కేడ్లు, సిమెంట్ దిమ్మెలు అడ్డంపెట్టి రైతులను భయభ్రాంతుల గురిచేస్తూ ఉద్యమాన్ని అణిచివేస్తుందన్నారు. పోరాటం ప్రారంభమై వారంరోజులు దాటిపోతున్న ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తూ రైతుల మరణానికి కారణమవుతుందన్నారు. దీని మూలంగా యువరైతు శుభకరం సింగ్ పోలీసులు తమ బుల్లెట్లతో ప్రాణాలు తీశారన్నారు. బడా పెట్టుబడిదారు పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలు రాయితీస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎందుకు గిట్టుబాటు ధర ఇవ్వదని వారు ప్రశ్నించారు. కేవలం రామ జపంతో హిందుత్వ వాదాన్ని ప్రజల్లోకి చొప్పిస్తూ మరోసారి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కేంద్ర ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. గతంలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు వీరోచిత పోరాటం నిర్వహిస్తే పోరాట చట్టాలను వెనక్కి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పంటలకు కనీసం మద్దతు ధర కల్పించడంలో రైతుల పట్ల కర్కషంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల నాయకులుతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని లేదంటే రైతుల పోరాటం మరింత ఉధృతంగా సాగుతుందన్నారు. దీన్ని దేశవ్యాప్త పోరాటంగా విస్తరిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొందిల రామయ్య, ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, రైతు సంఘం నాయకులు వెంకటేష్, ఆంజనేయులు, సైదులు, లక్ష్మయ్య మల్లేష్, పాషా, వెంకటస్వామి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించిన బాలరాజుకు సిగ్గు రాలేదు

నవ తెలంగాణ-అచ్చంపేట

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ముందుగా అచ్చంపేట ప్రజలకు క్షమాపణ చెప్పి అచ్చంపేటకు రావాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పట్టణంలో 2021లో రూ.17కోట్ల అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేశారు. నేటికీ ఆ పనులు పూర్తి చేయలేదన్నారు. మోసపూరిత అభివృద్ధిని చూపించి ప్రజలను మోసం చేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రలో లేని విధంగా 50వేల మెజార్టీతో చిత్తుచిత్తుగా ఓడించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సిగ్గు రాలేదని వంశీకృష్ణ అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు వస్తలేడు. ప్రతిపక్ష పాత్ర ఎందుకు పోషించడం లేదు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కేటీఆర్‌పైన ఉందన్నారు. గువ్వల బాలరాజు తాను అక్రమ ఇసుక దందా చేస్తున్నానని అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. పదేండ్లు అధికారంతో విర్రవీగి నీవు అక్రమ ఇసుక దందా చేశావని ఆధారాలతో సహా మా దగ్గర ఉన్నాయన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో తేల్చుకుందాం రా అంటూ సవాలు విసిరారు. భూములు కబ్జాలు, గుప్తనిధుల తవ్వకాలు ఇది బాల రాజకీయానికే సాధ్యమైందన్నారు. నీ విధానం నీ పాలన విధానం నచ్చకనే ప్రజలను బహిర్గతంగా తరిమేశారన్నారు. నల్లమలలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి మన ఊరు-మన ఇసుక ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామపంచాయతీలకు రూ.100కోట్ల సీసీ రోడ్లు అభివృద్ధి పనులు మంజూరయ్యాయన్నారు. ఇలాంటి పనులు ఇసుకతో నిర్మాణం చేస్తేనే నాణ్యతగా ఉంటాయని ఉద్దేశంతో పకడ్బందీగా, ప్రణాళిక పద్ధతిగా అనుమతులతో ఇసుక రవాణా జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీటీసీ మంత్రియా నాయక్, మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రాజేందర్ న్యాయవాది, గిరివర్ధన్ గౌడ్, కౌన్సిలర్ గౌరీ శంకర్ ఉన్నారు.



ఈజీఎస్ పనులు అస్తవ్యస్థం

- సిబ్బంది తీరు మార్చుకోవాలి : ఓబులేష్

నవతెలంగాణ-బల్మూరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అనేక అవకతవకలు జరిగాయని కిందిస్థాయి ఉపాధి హామీ సిబ్బంది తమ తీరును మార్చుకోవాలని డీఆర్ డీఓ అధికారి ఓబులేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణ లో 13వ ప్రజా వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-23 సంవత్సరానికి గాను మండలంలో 4కోట్ల 77లక్షల 39వేల 455 నిధులు ఖర్చు కాగా, ఇందులో అనేక అవకతవకలు జరిగిన ట్లు సామాజిక తనిఖీలో బయటపడిందన్నారు. క్షేత్రస్థాయిలో కూలీలకు జాబ్ కార్డు అందించడంలో, వర్క్‌షీటు సరఫరా చేయడంలో పనుల వద్ద ఫెసిలి టీస్ కల్పించడంలో తదితర ఎన్నో రకాలుగా కింది స్థాయి సిబ్బంది విఫలమయ్యారని, ఇది మంచిది కాదన్నారు. కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాస్ నోటీసులు ఇచ్చామన్నారు. ఇకనైనా క్షేత్రస్థాయిలో గ్రామాలలో ప్రజలను చైతన్య పరిచి పనుల వద్ద సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనులకు ముందుగానే కూలీలను చైతన్య పరచాలని ప్రభుత్వం ఇస్తున్న రోజువారి కూలీ రూ.272లని కచ్చితంగా కూలీలకు వివరించాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు అన్ని వసతులు ఏర్పాటు చేసే బాధ్యత మండలస్థాయి ఈజీఎస్ సిబ్బంది, అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు చూసుకోవాలన్నారు. సామాజిక తనిఖీలో భాగంగా రూ.230 రికవరీకి రెఫర్ చేశామని, అదేవిధంగా రూ.62వేలు పెనాల్టీ వేశామన్నారు. ఎస్ఆర్పీలు గత వారంరోజులుగా గ్రామాలలో సర్వే నిర్వహించి రిపోర్టుల ప్రకారం ఎక్కువగానే రికవరీ, పెనాల్టీలు ఉంటాయని, దాదాపుగా 3లక్షల వరకు ఉండవచ్చని ఒక ఎస్ఆర్పీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఉపాధి హామీ ప్రజా వేదిక సమావేశంలో ఎంపీడీవో భాస్కర్, ఏపీఓ సువర్ణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, అధికారులు ఉన్నారు.



విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వడంతో ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

- జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి

కందనూలు : జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 28 నుండి ప్రారంభ మవుతున్నాయని, జిల్లాలో కొన్ని ప్రైవేట్ కళాశాలల మాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తే ఇంటర్ బోర్డ్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని నేరుగా **tsbie.cgg.gov.in** వెబ్‌సైట్ ద్వారా నేరుగా డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరు కావచ్చన్నారు. డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం కూడా అవసరం లేదని, ఈ సమాచారాన్ని అన్ని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు ఇదివరకే ఇవ్వచ్చామని తెలిపారు. విద్యార్థులెవరూ ఆందోళన చెందవద్దని పరీక్ష లకు నిర్భయంగా హాజరుకావాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి తెలిపారు.

ఎస్సైకి సన్మానం



పెద్దకొత్తపల్లి : మండలంలోని పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సతీష్‌ను మండల మార్షల్ ఆర్ట్స్ బ్లాక్ బెల్ట్ ట్రైనింగ్ మాస్టర్ కడ్తాల రాంబాబు, మార్షల్ కుంగ్-ఫూ మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్లు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలబొకెను అందజేశారు. కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్స్ మధు, రాధాకృష్ణ, బాలకృష్ణ, తిరుపతి, జహంగీర్‌లు ఉన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

తిమ్మాజిపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాగర్‌కర్నూల్ ఎస్పీ ఆదేశాల మేరకు తిమ్మాజిపేట ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బాలస్వామి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తు లకు వ్యక్తిగతమైన సమాచారం ఇవ్వకూడదని, తమకు వచ్చిన ఓటీపీని పాస్వర్డ్ చేయరాదని తెలిపారు. అలాగే ఎవరైనా సైబర్ నేరస్తులు మీకు బహుమతి వచ్చిందని, లక్షల్లో లక్కీ లాటరీ తాకిందని మోసపూరితమైన మెసెజ్‌లు మీ మొబైల్ నెంబర్స్‌కు వచ్చిన మెసేజ్‌లకు స్పందించొద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే సాధ్యమైనంత త్వరగా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు లేదా 100కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యాదయ్య చైతన్య, ఆశా, భాను, తదితరులు ఉన్నారు.



గర్భిణీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె.సుధాకర్ లాల్
- పల్స్ పోలియో విజయవంతం చేయాలి

నవతెలంగాణ- బిజినేపల్లి

గర్భిణీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్‌లాల్ అన్నారు. మండల పరిధిలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమావేశ మందిరంలో శనివారం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు, పర్యవేక్షణా అధికారులకు, డాటఎంట్రీ ఆపరేటర్లకు, ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులకు హెచ్ఎంఐఎస్ హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్‌మేషన్ సిస్టంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులతో పాటు ప్రైవేటు ఆస్పత్రులు కూడా పాల్గొని హెచ్ఎంఐఎస్‌లో శిక్షణ పొంది, ప్రతి ఆస్పత్రిలో జరిగే ప్రసవాలు, టీకాలు, గర్భిణీల నమోదు, సంరక్షణ గురించి ప్రతినెల హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో ఏ విధంగా నమోదు చేయాలో ఈ శిక్షణా ద్వారా అవగహన కల్పిస్తామని, అన్ని ఆస్పత్రులలో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించవలసిందిగా ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్నటువంటి హెచ్ఆర్ఏ సైట్లను అనగా ఇటుక బట్టీలు, ఏదైనా కాలువల పనులు, కన్‌స్ట్రక్షన్ కొరకు ఇతర రాష్ట్రాల నుంచి లేదా ఇతర ప్రదేశాల నుంచి వచ్చి తాత్కాలికంగా నివాసములు ఏర్పరచుకొని పని చేసే వారి పిల్లలను గుర్తించాలన్నారు. ఏ ఒక్క చిన్నారిని వదిలేయకుండా నూటికి నూరు శాతం పోలియో చుక్కలు వేసే విధంగా నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ పల్స్ పోలియో నిర్వహణపై మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి నిర్దిష్ట ప్రణాళికను అందుబాటులో ఉండేటట్లుగా చూసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు (వ్యాక్సినేటర్లకు) బూతులో పాల్గొనే అందరికీ శిక్షణ ఇచ్చి పల్స్ పోలియో విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.వెంకటదాస్, ప్రోగ్రామ్ అధికారి డా.రవికుమార్, డా.కృష్ణమోహన్, డా.లక్ష్మణ్, డా.తారా సింగ్, డాక్టర్ ప్రదీప్, డా.భీమా నాయక్, నరసింహ, సందీప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉపయోగించుకోండి

- ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి డి.రాజేష్ బాబు

నవ తెలంగాణ-కందనూలు

కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలని జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ డి.రాజేష్ బాబు అన్నారు. శనివారం జిల్లా కోర్టులో న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 9న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. సామరస్యంతో పరిష్కరించుకునే కేసులను జాతీయ లోక్ అదాలత్ దృష్టికి తీసుకురావాలని పోలీస్ అధికారులకు సూచించారు. కోర్టు కానిస్టేబుల్స్, ఎస్‌హెచ్‌ఓ, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసులు ఇలాంటి కేసులను గుర్తించి లోక్ అదాలత్ దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలో 13,919 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, మనీ రికవరీ కేసు లాంటి కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. కేసుల పరిష్కారంలో కోర్ట్ కానిస్టేబుల్స్ క్రియాశీలకంగా ఉండాలని ఆయన కోరారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ సబిత మాట్లాడుతూ.. ఉచితంగా న్యాయసహాయం అందించేందుకు లీగల్ సెల్ అథారిటీ సిద్ధంగా ఉందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామరస్య పూర్వకంగా కేసుల పరిష్కారం దిశగా ఆలోచించి లోక్ అదాలత్‌కు హాజరుకావాలని తెలిపారు. జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ న్యాయమూర్తులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తులందరూ కేసుల పరిష్కారానికి ఉత్సాహంగా సిద్ధంగా ఉన్నారని వారి సేవలను వినియోగించుకోవాలని, పోలీస్ అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా కేసులకు పరిష్కారాలు చూపాలని న్యాయమూర్తులందరినీ కోరారు. సమావేశంలో న్యాయమూర్తులు కే.మమతా రెడ్డి, శ్రీనిధి, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ముద్దునూరులో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులైన విద్యార్థులు చక్కటి బోధనతో ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా అనూష, డీఈఓగా బి.మాధవి, కలెక్టర్‌గా జి.మాధవి, విద్యాశాఖ మంత్రిగా సంధ్య, ఎంఈఓగా గాయత్రి బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి,యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చందుబట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. 15మంది ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. హెచ్ఎంగా మోహన్‌గౌడ్, ఎంఈఓగా నాగజ్యోతి, డీఈఓగా శ్రావణి, కలెక్టర్‌గా గాయత్రి, ప్రధానోపాధ్యాయులు వి.ప్రమాకాంత రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీపురం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎంగా హేమలత, డీఈవోగా బద్రి, ఎంఈఓగా వినయ్, 32మంది విద్యార్థులు చాత్రోపాధ్యా యులుగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని గొరిటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తోటి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా భానుప్రసాద్ కలెక్టర్‌గా, ఎం.శ్రీవాణి డీఈవోగా, జి.సంగీత ఎంఈఓగా కార్తీక్ మరి కొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా ప్రతిభ కనబరిచిన వారికి పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి జుట్టు ఉత్తరయ్య, ఉపాధ్యక్షుడు జున్ను వెంకటస్వామి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.


కోడేరులో..

కోడేరు : మండల కేంద్రంలోని హరిజనవాడ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుగా ఆది గోపిక ప్రియదర్శిని, ఉపాధ్యాయులుగా ఐశ్వర్య, అవంతి, అక్షిత, రూప, గణేష్, వంశీ, వివేక్, సాత్విక్, గౌతం, వరుణ్, అక్షయ్, రాజేందర్, విగ్నేష్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీలత,ఉపాధ్యాయుడు స్వామి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చెన్నపురావుపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయుడిగా సాయికిరణ్, పీఈటీగా పరశురామ్, తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్లపల్లి మహేశ్ బాబు, ఉపాధ్యాయురాలు విమల, సీఆర్పీ రాము పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
గద్వాల-నారాయణపేట
ఆదివారం | ఫిబ్రవరి 25, 2024 | www.navatelangana.com

శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మల్దకల్



ఆదిశేలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ చైర్మన్ ప్రహల్లాద రావు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని చరిత్ర వివరించారు. అలాగే దేవాలయం నుండి భక్తి మార్గంలో నిర్మించే సిసి రోడ్డు డ్రైనేజీ వరకు 28 మీటర్లు వేస్తే శాశ్వతంగా ఉంటుందని ప్రహ్లాద రావు అదనపు కలెక్టర్కు తెలుపగా అధికారులతో మాట్లాడి 28 మీటర్ల సిసి రోడ్డు డ్రైనేజీ వరకు వేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్యపై ముందస్తు చర్యలు

- కలెక్టర్ బీఎం.సంతోష్

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల



వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రతి ఇంటికి తాగునీరు అదే విధంగా కృషి చేయాలని గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ భగీరథ ఈఈలు, డీఈలు, ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు, మండలస్థాయి, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో వేసవిలో తాగునీటి సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సౌలభ్యత, నీటి సరఫరాపై మిషన్ భగీరథ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల్లో, హ్యాబిటేషన్లలో తాగునీటి సరఫరాపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్ష భావ పరిస్థితుల కారణంగా తాగునీటి సమస్య తదితకుండా చూడాలన్నారు. మున్సిపాలిటీల వారీగా ప్రజల అవసరాల మేరకు నీటిని సరఫరా చేయాలన్నారు. అందుకు అవసరమైన బోర్వెల్ ఫ్లషింగ్, మోటార్ల మరమ్మత్తులు, పైప్లైన్ లీకేజీలు వుంటే వేసవిలో ఇబ్బంది రాకుండా రిపేర్ చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా గ్రామాలలో తాగునీరు సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగనివ్వొద్దన్నారు. తాగునీటి సరఫరాపై పూర్తి వివరాలు సేకరించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. మండల, గ్రామ ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకుంటూ వేసవిలో తాగునీటి సరఫరా సమస్య తలెత్త కుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ భీమేశ్వర్ రావు, డీఈలు, ఏఈలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల, గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా సిద్ధం

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

జిల్లాలోని నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఓటరు జాబితాలను పారదర్శకంగా తయారు చేశామని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాకు



చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లను పూర్తిగా తొలగించామన్నారు. పేరు, చిరునామా, పుట్టిన తేది వివరాలను సరి చేశామన్నారు. ఒకే ఓటరు పేరు రెండు పోలింగ్ కేంద్రాలలో ఉండకుండా జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్ల గురించి కలెక్టర్ వివరించారు. పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలు సిద్ధంగా ఉన్నాయన్నారు. నారాయణపేట నియోజకవర్గంలో 977 మంది, మక్తల్ నియోజకవర్గంలో 950 మంది డబుల్ ఓటర్లను తొలగించామని తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజక వర్గంలో తొలగించిన ఓటర్ల లిస్టు ఇవ్వాలని, ఆ నియోజకవర్గ రాజకీయ పార్టీ నాయకుడొకరు కలెక్టర్ను కోరారు. మక్తల్తో పాటు నారాయణపేట నియోజకవర్గంలోనూ తొలగించిన డబుల్ ఓటర్ల లిస్టులను వచ్చే సమావేశంలో ఇస్తా మని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలె క్టర్ మయాంక్ మిత్తల్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బొదిగల శ్రీనివాస్, రఘురామయ్య గౌడ్, యూసుఫ్ తాజ్, వెంకట్రామారెడ్డి, శ్యామ్చౌద్రి, ఎన్నికల విభాగం రెవెన్యూ అధికారులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవ తెలంగాణ-ఊట్కూర్



మక్తల్ మండలంలోని, చిట్యాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులైన విద్యార్థులు పాఠాలను చక్కగా బోధించారు. తమ విద్యార్థులు పోషించిన పాత్రలను, పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు వీక్షించి ఆనందించారు. కలెక్టర్గా అశ్విని, డీఈఓగా నర్సింగమ్మ, ఎంఈఓగా రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా సుజాత, సర్పంచ్గా అక్షయ, చైర్మెన్గా పూజ, ఉపాధ్యాయులుగా తరుణ్ కుమార్, అఖిల, అమృత, రేవతి, రఫీ, అపర్ణ, లక్ష్మణ్, నాని, శివ, వైశాలి, నందకిషోర్ వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు, పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విభీషణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం సతీష్ కుమార్, రవీందర్ రెడ్డి, వరలక్ష్మి, అనిల్ రెడ్డి, బాలరాజ్, సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మక్తల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా వివిధ సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. భవిష్యత్తులో కచ్చితంగా ఉపాధ్యాయ వృత్తిని చేపడతామని విద్యార్థుల ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ రంగాలు ఎన్ని ఉన్నప్పటికీ కూడా ఉపాధ్యాయ వృత్తి చాలా శ్రేష్టమైనదని, ఉన్నతమైనదని వారు భావించి భవిష్యత్తులో సమాజ సేవలో విద్యాభివృద్ధికే పాటు పడతామని విద్యార్థులు భావాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. కలెక్టర్గా విజయ భాస్కర్, ప్రధానోపాధ్యాయునిగా దత్తాత్రేయ, డీఈఓగా కిషోర్, ఎంఈఓగా మధు, ఉపాధ్యాయులుగా, పీఈటీలుగా, అటెండర్గా, 46మంది విద్యార్థులు వ్యవహరించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థుల ఆనందాలకు తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





పరిమితికి మించి ఆటోలలో ఎక్కించుకోరాదు : సీఐ

నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా పరిధిలో ఉన్న స్కూల్స్, కళాశాలల బస్సు, ఆటో డ్రైవర్లను పోలీస్ స్టేషన్కు పిలిపించి పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రైవర్లకు సీఐ భగవంత రెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతు ఆటో డ్రైవర్లు తమ ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను, కూలీలను ఎక్కించుకోరాదని ఆటోల



లో కెపాసిటీ ఉన్నంత వరకే ప్యాసింజర్లను ఎక్కించుకోవాలన్నారు. ఎక్కువ మొత్తంలో ఎక్కించుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఒకవేళ పరిమితికి మించి ప్యాసింజర్ ఎక్కించుకుంటే పట్టుకొని ఆర్టీవోకు అప్పగిస్తామని సీఐ తెలిపారు. స్కూల్ విద్యార్థులను రవాణా చేసే ఆటోలలో విద్యార్థులను ఎక్కువ మొత్తంలో ఎక్కించుకొని వారి జీవితాలతో చెలగాటమాడరాదని ఆటో డ్రైవర్లకు హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫాం ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా ఉండాలన్నారు. డ్రైవర్లు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదన్నారు. రాష్ డ్రైవింగ్ చేయరాదని స్కూల్ ముందల రోడ్లపైనే వాహనాలు ఆపి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అవగాహన కల్పించారు. విద్యార్థులను క్షేమంగా తమ ఇంటికి చేర్చాలని విద్యార్థులను ఇంటికి చేర్చే సమయంలో అసభ్యంగా ప్రవర్తించిన ఇబ్బందులకు గురిచేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటానమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, వాహన డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

27న అవగాహన సదస్సు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సంప్రదాయ చేతి వృత్తుల వారిని, హస్తకళాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ, వారి యొక్క నైపుణ్యాలను పెంపొందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన(పథకం)పై ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు జిల్లా స్థాయి అవగాహన సదస్సు మంగళవారం 27వ తేదీన హెూటల్ అక్షయ గ్రాండ్, గద్వాల్లో ఎంఎస్ఎంఈ(మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్) అభివృద్ధి కార్యాలయం హైదరాబాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గద్వాల్ సహకారంతో నిర్వహించబడుతుందని ఎంఎస్ఎం ఈ సహాయ సంచాలకులు బి.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పథకం ఉద్దేశ్యాలు, ప్రయోజనాలను వివరించబడునని, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్లో ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కమ్మరులు, స్వర్ణకారులు, కమ్మరులు, వడ్రంగులు, శిల్పులు, చేతి వృత్తుల వారు, హస్తకళాకారులు వంటి 18 కేటగిరీలలో పని చేస్తున్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చన్నారు.

వడ్రంగులు, పడవల తయారీదారులు, కమ్మరులు, తాళాల తయారీదారులు, బంగారం/వెండి ఆభరణాల పని చేసేవారు, శిల్పులు, చర్మకారులు, తాపీ పనివారు, చీపురు తయారీదారులు, రజకులు, దుస్తులు కుట్టే దర్జీలు, చేపల వలలు తయారుచేసే వారు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా స్వయం ఉపాధి ఏర్పర్చుకోవాలనుకునే చేతివృత్తిదారులు, హస్త కళాకారులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. దీని గురించి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందాలన్నారు.

చట్టం దృష్టిలో అందరు సమానమే

- జిల్లా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్



ఊట్కూర్ : చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తుందని జిల్లా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మొగ్దుంపూర్లో జిల్లా న్యాయ అధికార సవస్త ఆధ్యర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెం ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరు సమానమే చట్టాన్ని ప్రతిఒక్కరు గౌరవించినప్పుడే చట్టం మనకు మేలు చేస్తుందన్నారు. జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్ అడ్వకేట్ లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం హక్కులు అందరికి తెలియజేయాలనే ఉద్దేశంతో పేదలైన ప్రతి ఒక్కరకి ఉచితంగా న్యాయం పొందాలన్నారు. అనంతరం అడ్వకేట్ దత్తాత్రేయ మాట్లాడుతూ రైతు చట్టాలు విత్తనలచట్టం క్రిమిసంహారక మందుల వినియోగం వినియోగదారుల చట్టంగురించి అవగాహణ కల్పించారు. మహిళ లు హింసకు గురైతే 181కు టోల్ ఫ్రీ ఫోన్ చేసి మాట్లాడాలని, సఖి సెంటర్ జిల్లా నిర్వాహకురాలు క్రాంతి రేఖా అవగాహన కల్పించారు. సదస్సులో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ ప్రత్యేక అధికారి ప్రసన్న, బలరాజ్, పీఎల్బీ(ఎస్) హజమ్మ నర్సింలు, కే.నారాయణ, మాజీ సర్పంచ్ సుశీలమ్మ వెంకటేష్, సుభాష్, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎల్ఓసీ లెటర్ను అందజేత

నవతెలంగాణ-ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి.దొడ్డి మండలం పరిధిలోని మైలగడ్డ జయన్నకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.1లక్ష 50వేలు ఎల్ఓసీ లెటర్ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నేత గడ్డం కృష్ణా రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, ప్రభాకర్రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు కృష్ణకు ఘన సన్మానం



నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రానికి చెందిన తెలుగు కృష్ణ పుట్టుకతో అంధుడు. ప్రస్తుతం ఉద్యోగాలు సంపాదించడం చాలా కష్టమైన పని, ఉద్యోగాల కోసం అధిక పోటీ నెలకొంది తెలుగు కృష్ణ అపజయలు పట్టించుకోకుండా అహర్నిశలు కష్టపడి ఇటీవల విడుదలైన గురుకుల ఫలితాలలో పీజీటీ సోషల్ స్టడీస్ పోస్ట్ సాధించి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచాడు. గురుకుల సోషల్ స్టడీస్ ఉద్యోగం సాధించినందుకు నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ తెలుగు కృష్ణ నివాసంలో ఘన సన్మానం సన్మానం చేశారు. కార్యక్రమంలో రాజు సాగర్, జిన్ను నరసింహులు గౌడ్, నర్సింహులు, కమ్మరి రమేష్, వీరేంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్



గట్టు : మండల పరిధిలోని చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్లు ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తుండగా గట్టు ఎస్సై రామకృష్ణకు సమాచారం రావడంతో చిన్నంపల్లి గ్రామ శివారికి వెళ్లి అక్కడ ట్రాక్టర్ యజమానులను అనుమతులు చూపించాలని వారిని అడిగారు. వారు ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న 8 ట్రాక్టర్లను ఒక జేసీబీని పట్టుకొని కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులకు అప్పజెప్పారు.

సాముహిక హనుమాన్ చాలీసా పారాయణం

నవతెలంగాణ-ఇటిక్యాల

మండల పరిధిలోని బీచుపల్లి వ్యాసరాయ ప్రతిష్ఠిత శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళశాసనాలతో శుద్ధ పౌర్ణమి, శనివారం హనుమాన్ చాలీసా (41పరియాయాలు) సాముహికంగా భక్త జన సముదాయంలో పారాయణం చేశారు.

పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

హైదరాబాద్లోని రామంతాపూర్, బేగంపేట్ పబ్లిక్ పాఠశాలల్లో ప్రవేశాలకు షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ జోగులాంబ గద్వాల్ జిల్లా ఇంచార్జ్ అధికారిని సరోజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఒకటవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. చిన్నారులు జూన్ 1, 2017 నుంచి మే 31, 2018 లోపు జన్మించి ఉండాలన్నారు. పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని తహసీల్దార్, మునిసిపల్ కార్యాలయం, మీసేవ ద్వారా పొంది ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణాల్లో అయితే రూ.రెండు లక్షల లోపు, గ్రామాల్లో అయితే రూ.లక్షా 50వేలలోపు ఉండాలని సూచించారు. దరఖాస్తు ఫారానికి మీ సేవ ద్వారా పొందిన కుల, ఆదాయ, స్థానిక ధ్రువీకరణ పత్రాలతో పాటు, ఆధార్ కార్డు రేషన్ కార్డు, జిరాక్స్లను జత చేయాలన్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి 24 నుంచి మార్చి 12వ తేదీ లోపు జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ రూమ్ నెంబర్ ఎఫ్8లో తమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరముల కొరకు 8309540738 నంబర్ను సంప్రదించగలరు. లక్కీడిప్ ద్వారా తేది :15.03.2024న విద్యార్థుల ఎంపిక జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

కంచిపాడులో జమ్మలమ్మ ఉత్సవాలు

నవ తెలంగాణ-ఉండవెల్లి

పౌర్ణమి సందర్భంగా కంచిపాళ్లో వెలసిన జమ్మలమ్మ దేవత ఉత్సవాలను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ఉత్సవాల ప్రారంభంలో పాల్గొన్నారు. శనివారం గ్రామంలో ఉన్న రథాన్ని ఊరేగింపుగా అమ్మవారి సన్నిధిలో వేడుకలు ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. మంగళవారం, శుక్రవారం జరిగే జములమ్మ, ఎల్లమ్మ ఉత్సవాల్లో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు సౌకర్యాలు వసతులు కల్పించాలని అధికారులను కోరారు. ఎండాకాలం సమీపిస్తున్నందున మంచినీళ్ల సమస్య లేకుండా వచ్చిన భక్తులందరికీ నీటివసతులు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. పెళ్లిళ్ల పలు శుభ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

నవ తెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని కొత్తపల్లిలో నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి కొత్తపల్లి బీజేపీ గ్రామ నాయకులు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.12వేలు, రెండవ బహుమతి రూ.6వేలు కప్పులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్.నరసింహ, ముష్టిరాజు, కుమ్మరి సురేష్, బలరాం, రామాంజనేయులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

సిసీ రోడ్డు పనులు ప్రారంభం

నవ తెలంగాణ-క్రిష్ణా

మండలంలోని ఖాన్దొడ్డిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో 10లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మోహన్, రామచందర్, తిప్పయ్య, శ్రీనివాసులు, అశోక్, సంగోళ వెంకటేష్, మల్లికార్జున్, తారేష్, గ్రామ కార్యదర్శి శివరాజ్ పాల్గొన్నారు.

మహిళల భద్రతే సఖి లక్ష్యం : సీఐ

నవ తెలంగాణ -జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలోని ఎస్వీఎం డిగ్రీ కాలేజీలో శనివారం అవగాహన కార్యక్రమం సఖి అడ్మినిస్ట్రేటర్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపల్ నాగరాజు గౌడ్, సీఐ టాటాబాబు హాజరయ్యారు. సఖి సెంటర్లో మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. మహిళల సమస్యలు ఏమైనా ఉంటే సంప్రదించినట్టయితే వాళ్లు మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే 181 కాల్ చేసి మీ సమస్యను తెలపాలన్నారు. కార్యక్రమంలో డీసీపీఓ నరసింహ, హబ్ నుంచి జోష్న, పద్మావతి, నవీన్, శివ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

36 లక్షల రైతుబంధు స్వాహా నిధులు

నవతెలంగాణ-గట్టు

36లక్షల రైతుబంధు స్వాహా నిధులను పక్కదారి పట్టించిన ఏఈఓపైన అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారిపైన సమగ్రమైన విచారణ దర్యాప్తు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏడిఓ గోవింద్ నాయక్కి పీడీఎస్యూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు హాలింపాషా మాట్లాడుతూ గట్టు మండలం బలిగెర ఏఈఓగా నిధులు నిర్వహిస్తున్న అధికారి రూ.36లక్షల పక్కదారి పట్టించి బినామీ బ్యాంక్ ఖాతాలో జమ చేసుకున్నారన్నారు. అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారి గట్టు మండల ప్రజల అందుబాటులో లేకుండా ఉండడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 64మంది రైతులకు సంబంధించిన రైతుబంధు డబ్బులు పూర్తిగా బినామీ చేతిలో వెళ్లినట్లు రైతులకు రావలసిన రైతుబంధు నిధులు పూర్తిగా పడలేదన్నారు. కావున వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు రైతుబందు కేటాయించి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు ఇంకా ఏ గ్రామంలో అయినా జరిగి ఉంటే మండలం మొత్తం పూర్తిగా సమగ్రమైన విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవ తెలంగాణ-క్రిష్ణా

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సురేందర్బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ప్రయాణాలు చేసేటప్పుడు లగేజ్ బ్యాగులు, పర్సు, మొబైల్ ఫోన్లు, విలువైన ఆభరణాలు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ప్రయాణం చేసే సమయంలో ఎవరిని నమ్మరాదని, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని ఎవరిపైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ భరత్, హోం గార్డ్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, ప్రయాణికులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వారికి పరామార్శ

నవ తెలంగాణ-ఊట్కూర్

హైదరాబాద్లోని నిలోఫర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉట్కూర్ మండల పరిధిలోని పులిమామిడి గ్రామానికి చెందిన అంజప్ప కూతురిని మక్తల్ నియోజకవర్గం వాకిటి శ్రీహరి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట పులిమామిడి గ్రామ మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ ఉన్నారు.

హైదరాబాద్ టీఎస్ కాచిగూడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మక్తల్ పట్టణానికి చెందిన మంగలి వెంకటేష్ కుమారుడిని శనివారం మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు రవికుమార్ యాదవ్, గవినుల గోపాల్ రెడ్డి పరామర్శించారు. చికిత్స పొందుతున్న వ్యక్తి యోగక్షేమాలు వివరాలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-నారాయణపేట టౌన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలలోని చివరి శనివారం నో బ్యాక్ డేగా నిర్వహించే సందర్భంగా ఎంపీపీఎస్ బసిరెడ్డిపల్లి విద్యార్థులకు ఇటుకల తయారీ, ఏ విధంగా జరుగుతుందో తెలపడం కోసం దగ్గర్లో ఉన్నటువంటి ఇటుకల బట్టి దగ్గరకు విద్యార్థులను పిలుచుకొని పోయి యజమానితో, కూలీలతో అక్కడ జరుగుతున్నటువంటి ఇటుకల తయారీని ప్రత్యక్షంగా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేర్ కృష్ణారెడ్డి. విద్యార్థులకు చెరువుల వల్ల ఉపయోగాలను తెలపడానికి నీటిలో నివసించే జంతువుల గురించి చెరువు కట్ట, తూము, అలుగు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు షేర్ కృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్ పాల్గొన్నారు.

అలరించిన బుర్రకథ ప్రదర్శన



నవ తెలంగాణ-ఊట్కూర్

విద్యార్థులను మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తూ వారిలో ఉన్న కలను వెలగతీయడం కోసమే ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. నో బ్యాగ్ డే సందర్భంగా నిడుగుర్తి గ్రామ ఎంపీయూపీఎస్ పాఠశాలలో పాఠ్యాంశాలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన బుర్రకథ ప్రదర్శన విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది. బుర్రకథ పాత్రధారుల వేషధారణలో వారిలా హావభావాలు ప్రదర్శిస్తూ అందుకు అనుగుణంగా పాటలు పాడుతూ ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగింది. దీని గురుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తూ వారిలో ఉన్న కళలను వెలికితియడంలో భాగంగానే రాష్ట్ర విద్యాశాఖ ప్రతి మూడవ శనివారం "నో బ్యాగ్ డే" నిర్వహించామన్నారు. దీని ద్వారా విద్యార్థులు నాటకీయత, స్టేజ్ ఫియర్ అనే భయాలు తొలగిపోతాయన్నారు. పాఠ్యాంశాలు పైన కూడా శ్రద్ధ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు.


శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం కందుల కూచిపూడి నాట్యాలయం గురువర్యులు జి. రవి శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనను ఆధ్య, కీర్తి,పూజ్య, హర్షిత, ప్రణవి, అక్షిత, మణిమాల, హేమ, శ్రీయ, తన్మయి, మధు వైష్ణవి, కతి, లలిత, సుప్రియ, వెల్లి, కనిష్క, సాహితి, సంహిత, లేఖ, తరిని, జోషి మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

బీజేపీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెన్న ఈశ్వరప్ప నియామకం



నవతెలంగాణ-పరిగి

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ గండేడ్ మండలం వెన్నచెడు గ్రామానికి చెందిన సేవారత్న గ్రహీత వెన్న ఈశ్వరప్ప సేవలను గుర్తిస్తూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ..తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ని యమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని ఓబీసీ కులాల అభివృద్ధి కోసం, కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరికీ అం దేలా కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల శ్రమిస్తామని తెలిపారు.

కబ్జా కోరల్లో రంగసముద్రం చెరువు





- తప్పుడు పత్రాలు సృష్టించి అమ్మేస్తున్న అక్రమార్కులు
- రైతులతో కలిసి ఆయకట్టు చెరువును పరిశీలించిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ
- రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు
- పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటి..?
- చట్ట విరుద్ధంగా చెరువు కట్ట కూలదోసి, కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- గ్రామస్తులకు అండగా ఉంటాం, అన్యాయాన్ని సాగనివ్వం
- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్



నవతెలంగాణ-మాడ్గుల

చట్ట విరుద్ధంగా గిరి కొత్తపల్లి రంగసముద్రం చెరువును కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులతో కలిసి చెరువు ఆయకట్టను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో కలిసి మాట్లాడుతూ..గిరికొత్తపల్లి గ్రామానికి వ్యవసాయ ఆధారితమైన జలవనరు 30 ఎకరాల రంగసముద్రం చెరువు అని, ఈ చెరువు ఆయకట్టు కింద దాదాపు 250 ఎకరాలకు నీళ్ల అందుతాయని తెలిపారు. అదే విధంగా చెరువు నిండిన తర్వాత చెరువు దిగువగానున్న చాకలికుంట, మరల కుంటలకు నీళ్ల వెళ్తాయని అక్కడి వ్యవసాయమంతా చెరువుపై ఆధారపడి ఉంటాయన్నారు. రైతుల బతుకుదెరువు ఆధారపడిన చెరువుపై గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందారులు కన్నేసారని, తప్పుడు ధృవపత్రాలు సృష్టించి హైదరాబాద్‌కు చెందిన వారికి అమ్మేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారమంతా కొన్ని రోజులుగా నడుస్తున్నప్పటికీ గ్రామానికి చెందిన పలువురు సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు అందజేసి వారి దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఎందుకు స్పందించడం లేదన్నారు. కల్వకుర్తి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు పలుమార్లు దరఖాస్తు చేసినప్పటికీ 2019లో ఓసారి సందర్శించి చర్యలు తీసుకుంటామని చెప్పి ఇప్పటివరకు చెరువుకట్ట కూల దోసినా చెరువు మత్తడి కూల దోసినా ఎలాంటి చర్యలూ తీసు కోకపోవడంలో అంతర్యం ఏమిటని నిలదీశారు. అదేవిధంగా సంబంధిత రెవెన్యూ అధికారు లకు, ఆర్డీఓ, కలెక్టర్‌కు దరఖాస్తు చేసిన పట్టించుకోవడంలేదని రైతులు వాపోయినట్లు ఆయన వివరించారు.

చెరువు కబ్జా కారణంగా గ్రామంలో తీవ్ర పరిస్థితులు పరిణామాలు జరిగే అవకాశం ఉందని దీనిపై చట్టపరమైన చర్యలకు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా చట్ట విరుద్ధంగా గ్రామ ఆయకట్టు చెరువు కట్ట కులదోసిన వాళ్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. చెరువును కబ్జా చేసి చెరువుపై పెత్తనం చేస్తే సహించే ముచ్చట లేదని గ్రామ ప్రజలకు సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందని అన్యాయాన్ని సాగనివ్వబోమని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, ఎస్ఈ తక్షణమే స్పందించి చర్యలు తీసుకొని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కందుకూరి జగన్, కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, రైతులు, గ్రామస్తులు శ్రీను, భీమ్సాక సాయిలు, ఇట్టే చంద్రారెడ్డి, సురిగి యాదయ్య, బండారు కొండలు, బండారు బ్రహ్మయ్య, పొడేండ్ల జంగయ్య, ఏనుల దామోదర్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

28వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి



- సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు
- కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్‌కు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-కందుకూరు

మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలతో పాటు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28 తారీకున రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు అన్నారు. శనివారం కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. 4,5 నెలలుగా చార్జీలురాక, వేతనాలు రాక, మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీతాలు ప్రతి నెలా ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. 28వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, లావణ్య, శోభ, అండాలు, లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

ఆరుట్లలో వేణుగోపాల స్వామి కల్యాణోత్సవం



- ఎంపీటీసీలు చీరాల రమేష్, కావలి శ్రీనివాస్

నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆరుట్లలో రుక్మిణీ సత్య భామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారని ఎంపీటీసీలు చీరాల రమేష్, కావలి శ్రీనివాస్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ..ఈ కల్యాణోత్సవంలో వందల మంది భక్తులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్, పీఏసీఎస్ డైరక్ట ర్‌లు కొంగర జనార్ధన్ రెడ్డి, కందాల పద్మ శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు చిమర్ల గాలమ్మ, కొండూరు మల్లేష్, మానుపాటి వెంకటేష్, ఎన్నుదుల స్వప్న సురేష్, పంబల శివకుమార్, గ్రామస్తులు పాండారి గౌడ్, మాడుగుల కృష్ణ, దంటు మధుసూదన్ రెడ్డి, వేదిరే రమణ రెడ్డి, కంబాలపల్లి భా స్కర్, పున్నాము రాము, రావుల ఐలయ్య, గుడ్డిమల్ల చంద్రయ, కావలి బుగ్గరాములు, మంద రవీందర్‌రెడ్డి, దామర భూపాల్ తదితరులున్నారు.

ఘనంగా శ్రీవారి రథోత్సవం





- నేటితో ముగియనున్న జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-యాచారం

శ్రీ వెంకటేశ్వరని గుట్ట జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని కొత్తపల్లి, తక్కళ్లపల్లి, తమ్మలోనిగూడ, కిషన్‌పల్లి గ్రామాల సరిహద్దులో వెలసిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత వెంకటేశ్వరుని గుట్టపైన భక్తజనం పాల్గొని సామూహిక వ్రతాలు చేపట్టి మొక్కులు చెల్లించారు. స్వామి వారి జాతర ఉత్సవాల్లో భాగంగా భక్తజనం కోలాహలంగా కనిపించింది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు జాతర ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం, తీ ర్థ ప్రసాదాలను స్వీకరించారు. శ్రీవారి జాతర ఉత్సవాలు నేటితో ముగుస్తాయి. శ్రీవారి జాతర ఉత్సవాలు పోలీసుల సహాయ, సహకారాలతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అల్లూరి కవిత రవీందర్ గుప్త, మాజీ సర్పంచ్ కట్టేకొమ్ముల నారాయణరెడ్డి, చిక్కుడు గుండాలు, కందూరి సాయిరాం, గోలి నరసింహ, కట్టె కొమ్ముల వెంకట్ రెడ్డి, మారేడ్పల్లి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తలారి మల్లేష్, తాజా మాజీ ఉప సర్పంచ్ కావలి జగన్, మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మాణిక్ ప్రభు వార్షికోత్సవాలు



నవతెలంగాణ-పరిగి

మండల పరిధిలోని మిట్టకోడూర్ గ్రామంలో సద్గురు మాణిక్ ప్రభు 77వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్వామీ వారికి పల్లకీ సేవ నిర్వహించారు. అందులో భాగంగా పుర వీధుల్లో భజనలు, కీర్తనలతో ఊరేగింపు గంగాస్నానం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి





- ఎంపీపీ అరవింద్ రావు, జడ్పీటీసీ ప్రియా ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

వేసవిలో నీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అరవింద్ రావు, జడ్పీటీసీ ప్రియ ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీపీ అరవింద్ రావు, జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యంగా కార్యదర్శులకు గ్రామాల్లో ఉన్న వాటర్ సమస్యలపై అవగాహన ఉంటుందన్నారు. వేసవి కాలం వస్తుంది. నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుందన్నారు. దాని అధిగమించేందుకు ముందుగానే ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. పాతబోర్లను ఫ్రెస్సింగ్ చేయడం వల్ల అవి కూడా మనుగడలోకి వస్తాయన్నారు. గ్రామాల్లో ఎక్కడ పైప్‌లైన్ లీకేజీ లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా హైవే పై నాటిన హరితహారం మొక్కలు వేసవిలో ఎండిపోకుండా ట్యాంకర్ల ద్వారా నీరు పోయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, మిషన్ భగీరథ డీఈ సుబ్రహ్మణ్యం, ఎంపీఓ దయానంద్, గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాం



- నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శ్రీకృష్ణ ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా శ్రీకృష్ణ యూత్ సభ్యులు కృషి చేస్తారని వ్యవస్థాపకులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శ్రీకృష్ణ యూత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాయదుర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలకు చీరలు, యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. అయన మాట్లాడుతూ..యువతను మంచి మార్గంలో నడిపేందుకు సమాజానికి ఉపయోగపడే విధంగా శ్రీకృష్ణ యూత్ సభ్యులు ఎల్లప్పుడూ ముందుకు సాగుతున్నారని, 23 ఏండ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతునందుకు యువతకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో యువతను ప్రోత్సహించే విధంగా ఎన్నో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూల వెంకటేష్ గౌడ్, యువ నాయకులు పట్నం రినీష్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రోహిత్‌గౌడ్, హరీశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే మరో రెండు గ్యారెంటీలు అమలు



- ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి రెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

త్వరలోనే మరో రెండు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మండలం పులిమామిడిలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు కేఎల్ఆర్‌ను ఘనంగా సన్మానించారు. కేఎల్ఆర్ మాట్లాడుతూ..త్వరలోనే మరో 2 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లోనూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు జంగారెడ్డి, కృష్ణా నాయక్, బుక్క పాండు రంగారెడ్డి, సత్యనారాయణ, రాకేష్, మల్లేష్, కాకి ఈశ్వర్, కూన యాదయ్య, నర్సింహా, నిరంజన్, పాండు, రాణా ప్రతాప్, వెంకట రాంరెడ్డి, శేఖర్ సహా ఆలయ కమిటీ సభ్యులు ఆనెగౌని అంజయ్య గౌడ్, ఎండీ అబ్జల్, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, అనె గౌని దామోదర్ గౌడ్, మంగలి మల్లయ్య, ఆనె గౌని పాండు గౌడ్, వత్తుల నారాయణ, శీను, మోహన్ రెడ్డి, పి రాములు, పి రవీందర్, పంతులు భాస్కర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

కులగణన చట్టం కాలయాపనకే


- జిల్లా టీజేఏసీ చైర్మన్, ముకుంద నాగేశ్వర్
- బీసీలకు ఒరిగేదేమీ లేదు



నవతెలంగాణ-దోమ

తెలంగాణ ప్రభుత్వ కుల గణన చట్టం కాలయాపనకే తప్ప బీసీలకు ఒరిగేదేమీ లేదనీ జిల్లా టీజేఏసీ చైర్మన్, ముకుంద నాగేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి జనగణన, కుల గణన లేకుండా దేశవ్యా ప్తంగా, తెలంగాణలో ఆరు శాతం లేని వర్గాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తున్నట్లుగా 54 శాతం ఉన్న బీసీలకు ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా రిజర్వేషన్స్ ఇవ్వకుండా కులగణన పేరుతో కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. 2011లో అప్పటి కేంద్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక కులగణన రిపోర్టును బహిర్గతం చేయలేదని తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో సుప్రీంకోర్టుకు 2011 కులగణన రిపోర్టును బహిర్గతం చేయలేమని, లోపాలు ఉన్నాయని, ఉపయోగ పడదని 13 ఏండ్లుగా కాలయాపన చేశాయని తెలిపారు. బీసీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన రాజకీయ,విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలను 1,2 సామాజిక వర్గాలు జనాభాకు మించి అవకాశాలను,రిజర్వేషన్లు పొందుతూ కుట్రపూరి తంగా బీసీల అవకాశాలను హక్కులను పార్టీల ముసుగులో కాలరాస్తు న్నా యని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయాలని అనుకుంటే విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు రాజకీయంగా గ్రామ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు చట్టసభలలో, నామినేటెడ్ పదవులలో జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం ఉండే విధంగా చర్యలు చేపట్టి,చట్టం చేసి ప్రజలకు సామాజిక న్యాయం చేయాలని కోరుతున్నామని తెలిపారు. తెలం గాణలో రాజకీయ పార్టీలు రాబోవు లోక్ సభ ఎన్నికల్లో 17 స్థానాలలో కనీ సం 7 ఎంపీ స్థానాలనైనా కేటాయించి బీసీల పట్ల తమ నిబద్ధతను చాటుకోవాలని కోరుతున్నామని తెలిపారు.

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



- కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కావలి బుగ్గ రాములు
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదగొని జంగయ్య గౌడ్

నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు కావలి బుగ్గ రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదగొని జంగయ్య గౌడ్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల బాషా అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఎస్‌సీసెల్ అధ్యక్షులు కంబాలపల్లి బుగ్గరాములు, కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు తలారి కృష్ణ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుట్టి కృష్ణ ముదిరాజ్, ఎంఆర్ఆర్ యువసేన మండల అధ్యక్షులు రావులరాఘవ, యూత్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు దాసర మోనీ అశోక్ ముదిరాజ్, నాయకులు కావలి శ్రీనివాస్, బుట్టి జంగయ్య, సుంకరి జయంత్ గౌడ్, తిమ్మ గళ్ళ యాదయ్య, జోగు ఎల్లయ్య, మేఘవత్ జానీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.